# ఈ మగవాళ్ళూ..?

ఆరోజు కథ రాయడానికి కూచోక పోతే ఈ అవాంతరం వచ్చివుండేది కాదేమో? ఏమయినా, అది వక్కటే కారణం అనడానికి వీల్లేదు. అది రిపబ్లిక్కు 'డే' అవడం, నా భార్య క్లబ్బుకి టీపార్టీకి వెళ్ళడం, నేను యింట్లో వక్కడినే వుండడం, ఇవన్నీ కలసి ఎప్పుడూ మరపు రాని రోజు క్రింద చేశాయి. నాటినుంచీ, కథ లెప్పుడూ రాయకూడదని, వొట్టేసు కున్నాను; తెలియనివాళ్లతో మాట్లాడకూడ దనుకున్నాను. మంచి ముఖము చూసి మొమాట పడకూడదనుకున్నాను. పాలు పొంగేక నీళ్లు జల్లితే ఏం లాభం!

రిపబ్లిక్కు ఎప్పుడు వచ్చిందో కాని, మన రాజ్యాంగ విధానంలోవున్న ఆశయాలన్నీ ఆచరణలో పెట్టింది మా ఆవిడ. సమాన హక్కులు. స్త్రీ పురుష విభేదాలు లేవు. అందరూ వకటే...ఇంకా ఏవోఏవో...

'నేనుక్లబ్బుకు వెడుతున్నా. ఇంట్లో వుండండి' అంది.

'ఆ' అన్నాను.

"మీతోనే. 'అలా చూడకండి. మీరు రిపబ్లికు 'డే'కు పొద్దున్న వెడితే నేను అలా చూశానా! అలా చూస్తారేం? నాకు లైమయిపోయింది వెడుతున్నా." అంది.

"నేనూ క్లబ్బుకు వెడదామని అనుకున్నా" అన్నాను.

"సరే వెళ్ళండి" అంది చీర చెంగిల్లు సవరిస్తూ, వీధివైపు నడుస్తూ.

"మరి ఇంట్లోనో"

"అదేమో" అంది, కళ్లు కొంచెం పెద్దవి చేసి, ఇంకో అడుగు వేస్తూ.

**శ్రీ కె. శ్రీరామమూర్తి**

'భేష్' అన్నాను.

రెండో రిపబ్లికు 'డే'కు ఇంత విప్లవం వస్తుందని నేను కలలోకూడా అనుకోలేదు. ఎలక్షను ఫలితాలు కూడా ఇంత షాకు ఇవ్వవు.


"మరి" అన్నాను.

చిరునవ్వుతో నన్ను ఆశపడం, రిక్షా వెళ్ళిపోవడం, ఒసారే జరిగాయి. పడకకుర్చీలో చేరపడి 'ఏం ప్రపంచం' అనుకుంటూ నాకు మరల్చుకోడానికి సిగరెట్టు అంటించేను. ప్రసిద్ధ రచయితలు, వాళ్ల జీవితాల్లో కొత్త అనుభవాలు కలిగినప్పుడే రసవత్తరమైన కథలూ, రచనలూ రాశేరుగదా, మనకీ ఇంత బలవత్తరమైన గుండెపోటు తగిలి నప్పుడు కథరాస్తే దీనివల్ల మన కీ పేరు వస్తుందని, కథ రాయడం మొదలు పెట్టేను. ఆలోచనలు దొర్లిపోతున్నాయి, కెనడా ఇంజన్లులా. సువాసనలు నన్ను చుట్టు ముట్టితే మనస్సు మరల్చి కళ్లు తెరచి చిరుమంటను చూశాను. ఏలూరు లివాసీ చాలామట్టుకు బూడిదఅయి, నా గొప్పతనం ఎక్కడ పైకి వచ్చేస్తుందో అని పక్కా తెనుగుతనం వలకపోస్తూ కన్నెర్రతో నాకు హారతి ఇవ్వడానికి ప్రయత్నిస్తోంది. వెంటనే చేతిలో కలం జారవిడచి కాగితాలు విసిరేసి నేను గొప్పవాణ్ణి కాబోను. నువ్వు చల్లారు అని అభయహస్తమిచ్చి అణకువతో అణచివేసి, ఇంక ఇంట్లో వుంటే ఏమవుతుందో అని బట్టలు వేసుకొని ఇల్లు భద్రమని బంట్రోతుకు చెప్పి బయలుదేరేను. పార్కు దగ్గరావచ్చేటప్పటికి వ్రూళ్ళోకి వెళ్లే బస్సు రావడం, నేను ఎక్కడం, ముందు కెళ్ళండీ అని కండక్టరు కేకలు జరిగి పోయేయి. 'టిక్కెట్టు' అన్నాడు.

'ఎక్కడికని వాణ్ణి అడిగితే ఏం బావుంటుంది. పర్సుతీసి అణాన్నర ఇచ్చేను. టిక్కట్టు వచ్చింది. అది ఇటూ అటూ చూస్తూనే వున్నాను. బస్సు జోరుగా పోతూనే వుంది, చిన్న చిన్న మలుపులు చేస్తూ.

'ముందుకెళ్లండి' అన్న కండక్టరు కేకతో నాకు చేతనం కలిగి, జరిగేను. 'థాంక్స్' అన్న మురళీనాదం వినపడడంతో, ఆమెను చూశాను. అది పరిచితముఖమే. కాని ఎవరో ఎక్కడో నిర్దేశించలేక, మళ్ళీ చూస్తే అమర్యాద అని కొంచెం జరిగి ఖాళీ అయిన చోటులో కూలపడి కిటికిలో నుంచి అవతలికే చూస్తూ, ఆమెను చూడ లేదనే నెపం రాకుండా తప్పించుకుందామనీ, తెలియకుండా చూద్దామనీ, అనుకుంటున్నా.

'నమస్కారం డాక్టరుగారూ' అందామె.

> ఆ హోటల్లో సర్వింగ్ ఏమీ బాగాలేదు. ఒక పెద్ద మనిషి సర్వర్ కోసం గంటల తరబడీ కనిపెట్టుకు కూర్చున్నాడు. చివరి కెప్పుడో ఒక సర్వర్ వూడిపడ్డాడు.
>
> ఎక్కడలేని నవ్వు తెచ్చుకొని ఆయన మొఖం చేట అంత చేసుకొని, "చూడు బాబూ! ఒక్కప్లేటు వుప్మా మావ్ తెచ్చి పెట్టు... అన్నట్లు...యిటుచూడూ... అక్కడికెళ్లాక యోగక్షేమాలు తెలుపుతూ ఒక్క కార్డుముక్క మటుకు వ్రాయి!" అన్నాడు.

నేను మరచిపోయినట్టుగాని నా మందమతిగాని పైకి తెలియనీయకుండా, మళ్ళీ నమస్కారంచేసి పరిచయముఖం పెట్టేను.

"మీవారు రావడం లేదాండి"అందామె.

"లేదండి క్లబ్బుకు వెళ్ళింది" అన్నా.

ఆమె ఇల్లు నా పక్కవీధిలో అనీ, ఆమె M. A. అనీ, ఆమె భర్త యింజనీరు అనీ, నా భార్యకు స్నేహితురాలనీ, తెలుసుకోకలిగేను. బుర్ర ఎంత బ్రద్దలు చేసుకున్నా ఆమెను ఎక్కడ చూశానో గుర్తు రాలేదు. కొత్తగా ఈవూళ్ళో ప్రాక్టీసు పెట్టేరేమో. ఏమీ జ్ఞాపకంకు రావడం లేదు. ఇంతట్లో బస్సుఘట్టలషాపుదగ్గిర ఆగింది. నా టిక్కట్టు అంతవరకే వుండడంవల్ల దిగిపోయాను. ఆమెకూడా అక్కడే దిగింది. అయితే జనసమ్మర్దం ఎక్కువవుండడంవల్ల రెండు నిముషాలు కదలలేకపోయేం. ఏమీ తోచక బయలుదేరానంటే బాగుండదని బట్టలషాపు కన్నాను. "నేనూ అక్కడకేనండీ" అందామె. ఎదురుగా షేషను షాపు వుంటే అందులోకి దారితీసేను. మన డబ్బు చలవ పొందిన షాపువాడు; రండి డాక్టరుగారూ, రండి అమ్మగారూ' అంటూ జాయంటు ఆహ్వానం చేసేడు. నేను ఏమీ అనకుండానే, జరీ పంచలూ, పట్టు చీరలు మాముందు పడేశాడు. అప్పుడు వచ్చేయని మంచి జరీచాపు అని నాకు షాపువాడే నిర్ణయించేశాడు. ఆమె మాత్రం కొట్టులో వున్న పట్టుచీరలన్నీ తీయించి రెండు రంగులు ఏరుకొని అంతిమనిర్ణయానికి నన్ను జడ్జిగా నియమించింది. నేనూ షాపువాడూ వాదించుకొనే పరిస్థితిలో పడ్డాం. షాపువాడు ఎరుపురంగూ, నేను మంచిగంధం రంగు తీసేము. మొత్తంమీద జడ్జీగావున్నందుకు నా రిపోర్టు ఫైనల్ అందామె; ఆంధ్రరాష్ట్రంగురించి జడ్జీ తీర్పులా తోసివేయకుండా. ఈ కాలంలో గవర్నమెంటు మధ్యవర్తులుగాజడ్జీలనువేయడం, వారితీర్పులను, అంగీకరించడం అంగీకరించకపోవడం గవర్నమెంటుకే వుందనడం మామూలైపోయింది. ఏమయినా, నాతోవున్న నారీమణి నా సెలక్షను ఫైనలు అంది కొబట్టి నాకేమీ న్యూనత జరుగలేదు. మళ్ళీ ధరదగ్గర ఆమెకీ షాపువాడికీ పేచీలు రావడం, ఫైనలుగా నేను ఎనభైఎనిమిది రూపాయలు పదిహేను అణాలకు స్థిరపరచడం జరిగింది. ఇదంతా అయేటప్పటికి ఏడున్నర కొవడం, వెంటనే పాకెట్లు తీసుకొని బస్సులో తిరుగు ప్రయాణం చెయ్యడం జరిగింది. ఆమె పార్కుముందు స్టాపులో దిగి వెళ్ళిపోయింది. 'ఎన్నో థాంక్సు అనీ, నా భార్యకు వందనాలనీ, నా టైము పాడుచేసినందుకు ఎక్స్క్యూజ్ చేయమనీ,' బస్సులో వున్నంతసేపూ చెపుతూనేవుంది. ఆడవాళ్లు మాట్లాడడం మొదలెట్టాలి కొని ఆ ప్రవాహానికి ఎక్కడైనా ఆపుదలవుంటుందా! అనుకుంటూ, ఓ నిట్టూర్పు విడిచి 'అమ్మయ్య' అని పార్కుదగ్గర దిగిపోయేను. మా ఆవిడ క్లబ్బునుంచి వచ్చివుంటుందా! ఇల్లు బంట్రోతుకు వదలిపెట్టినందుకు ఏమనుకుంటుందో, నా జరీ పంచల పేకెట్టు చేతిలో కనిపిస్తే మరీ ఆగ్రహానికి గురిఅవుతానేమో, డబ్బు తగలేస్తున్నానని లెక్చరు విశాలి కొబోలు అని చిత్తరమంటూ ఇల్లుచేరెను. తలుపు ఓరగా వుంటే నెమ్మదిగాతోసి, గదిలోకివెళ్ళి పేకెట్టు బీరువాలోపెట్టి లోపలికి వెళదామని గదివైపు మునివేళ్ళపై నడుస్తుంటేనే, 'ఎవరు వారు' అంటూ మా ఆవిడ రావడం, నా చేతిలో పాకెట్టు చూడడం వూడలాక్కోవడం, తాడు తెంపడం, కౌగిలించపడం ఒక్కసారి జరిగేయి. తళతళలాడుతూ ప్రత్యక్షం పేకెట్టునుంచి...... ఇంకేముంది నా కళ్ళు చీకట్లు. ఆ చీర ఓ చేతిలో పట్టుకొని నన్ను.......అబ్బ ఎంత మంచివారండి...ఇంత సరీ ప్రైజు చేసేరే......అంటూ ఏవో ఏవో. నేను నిలువునా నీరయిపోయాను. తారుమారు ఎలాఅయింది. ఏమని చెప్పడం. ఎలా బోధపరచడం. ఆ సంతోషాన్ని అడ్డడానికి ఎవరితరం. ఎవరికి మనస్పొప్పుతుంది. రెండు మూడు సారులు, అది మందికొదని అనిపాలుక చివరకు వచ్చింది కొని అక్కడే ఆగిపోయింది. ప్రళయాన్నీ ప్రేమనీ ఎవరు ఆకట్టుగలరు. ఎవరు ఆనకట్టు కట్టగలరు. మరునాటికి ఏదో ఆలోచన తోచకపోతుందా అన్న ధైర్యం ఆందోళనను ఓ మూలకు నెట్టింది. ఆమె జరీపంచలు చూసుకొని ఏమనుకుంటుందో. నా ప్రాణం చివుక్కుమంది. ఆమె ఇల్లు కనుక్కొని ఆ చీర ఖరీదు ఇచ్చివేసి క్షమాపణ వేడుకుందామని నిశ్చయం తప్పేటట్టు కనిపించలేదు. వేరు మార్గం ఏమీ లేకపోయింది.

మరునాడు ఆమె ఇల్లు అన్వేషణార్థము వెడదామని తయారవుతున్నా గదిలో.

"ఏమండో రావాలి రావాలి" అని మా ఆవిడ కేకలతో ఏ తేలు కుట్టిందో అని ఖంగారుతో చేతి బొత్తాలు పెట్టుకోకుండానే ఇవతలకు వద్దునుగదా, కొత్త చీర కట్టుకొని మా ఆవిడా, "బావగారూ, మీ బిల్లు ఇదిగో" అని ఆమె.

"మీరు చీర సెలక్టు చేసినందుకు 'థాంక్సు' చెప్పడానికి వచ్చిందండీ, నా క్లాసుమేటు విమల" అంటూ మా ఆవిడా, "ఏమే! మీ ఆయన ఎంత ఎక్స్పర్టు అనుకున్నావు! అని ఆమె నన్ను వుక్కిరిబిక్కిరి చేసేశారు. మళ్ళీ మాట్లాడకుండా గదిలోకిపోయి కుర్చీలోకూలపడుదునుగదా, ఎదురుగా "ఈ మగవాళ్ళూ!" అన్న పుస్తకం కనిపించింది.

"ఈ మగవాళ్లేం...ఈ మగవాళ్లేం..." అని మా ఆవిడ మాటలూ, వాళ్ళ వకపకలూ, నా చెవుల్లో రింగు రింగుమంటూంటే కళ్లు మూసుకున్నాను. ★


రాజూ - పేదా

వెల: 2-0-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1






రవి వెజిటబుల్ హేర్ ఆయిలు

శిరోజములను పెంపొందించి తుమ్మెద నలుపుగ నుంచి కేశ సౌందర్యమునకు తోడ్పడును. పోలేజంట్లు:

ది న్యూస్టార్ అండ్ కో

తండియార్పేట,

మద్రాసు-21.